వడ్లగింజలో బియ్యపుగింజ

మీకు పెళ్ళయిందా అన్నాడు. అదో ప్రశ్న గాకాదు. బాతాఖానీలో యిదో అంశం. అది అతన్ని ఎగతాళి చేశాడనుకుంటే యేంలాభం! "ఆ! నాకు ఓ మామగారంటూ యేర్పడ్డాడు. ఒకళ్ళు యేడుస్తుంటే యింకొకళ్ళు నవ్వటం సహజమేగా అన్నాడు గోపాలరావు చటుక్కున. నవ్వుతున్న యిద్దరు గభాలున ఆపేశారు. గోపాలరావు ఎందుకట్లా అన్నాడో వీళ్ళకు తెలియదు. గోపాలరావు వీళ్ళిద్దరి వైపుకు తీక్షణంగా చూశాడు. వీళ్ళిద్దరు గోపాలరావు వైపుకు ఆశ్చర్యంగా చూశారు.

'సిగ్గుండాలి మానవజన్మ యెత్తిన తర్వాత, పిల్లని కనంగానే సరికాదు' అంటూ కనుబొమ్మలు రెండూ ముడేశాడు గోపాలరావు.

ఆ యిద్దరు కాలక్షేపానికి కదిలించిన వాళ్ళు కాబట్టి, గోపాలరావు ధోరణి చూస్తే, వాళ్లకు కోపంకంటె నవ్వెక్కువ వచ్చింది. నిమిషంలో యిద్దరు పళ్లికిలించారు.

సిగ్గులేకపోయిన తర్వాత యెందుకండి జన్మ యెత్తిన తర్వాత అని తాళం వేశాడు అందులో వకతను.

జామాతా దశమగ్రహః అన్నారు. కాని ఇప్పుడు తారుమారయింది అన్నాడు గోపాలరావు వాళ్ల మాట వినిపించుకోకండానే.

'తారుమా రేమిటి తల్లక్రిందులైందంటే నమ్మండి' అన్నాడు యింకొకతను.

'నే నెప్పుడైనా పంపించ నన్నానా, పెద్ద అల్లుడు అట్లాగే చేశాడు మొదట్లో, సంసారం నెత్తిన పడంగానే తెలిసిందనటానికి. బుద్ధి వుండక్కర్లా. ఈ రోజుల్లో మంచికి మంచిలేదండి' అన్నాడు గోపాలరావు పూడిన పిలక ముడి వేసుకుంటూ.

న్యాయానికి కూడు లేదండి. వుంగరాళ్ల చేత్తో మొట్టేవాళ్లదే రాజ్యం అన్నాడు అందులో వకతను.

మొత్తని వాళ్లను చూస్తే మొత్తబుద్ధవుతుందని...అదిగాదండి మీరు చెప్పండి. నేను మేనల్లుని కాదనుకోండి, అల్లుడైన తర్వాత, పెద్ద అల్లునికి నాకు భేదం చూపిస్తే! నేనే నేమిటి గాజులు తొడుక్కుని కూర్చుంది అంటూ గోపాలరావు రంగంలోకి దిగాడు.

'ఆపని ఆడవాళ్ళు చేస్తారు మీకెందుకు అంటూ ఒకాయన కొంచెం ధూపం వేశాడు.

'సామెతకు చెపుతున్నానండి, నాకు బంధుప్రేమ అంటే మొదటినుంచి అదో పిచ్చి, మనవాళ్లయ్యారుగదా అని పిలిచినా, పిలవకపోయినా మామగారింటికి వెళ్ళిన మాట వాస్తవమే' అంటూ లేచి నుంచున్నాడు గోపాలరావు.

'చెప్పరే—అట్లా చెప్పరే. పిలవందే మామగారింటికి వెళ్ళితే యేం గౌరవం యేముస్తుంది అంట! అంటూ అగ్నిలో ఆజ్యం పోశాడు రెండోఆయన.

నేను ఆ మాటే అనుకున్నా. బుద్ధి గడ్డి తిన్నది. నేను వెళ్ళటం వచ్చింది యింతకీ అన్నాడు తన మామూలు ధోరణిలో.

వెళ్లంగానే వాళ్ళకు ఓ విఘ్నమైన అలుసు యేర్పడింది. అంటూ యింకో ఆయన తాళం వేశాడు.

ఇప్పుడనుకుంటే యేంలాభం. వెళ్ళినందుకు తగిన ప్రాయశ్చిత్తము చెయ్యనే చేశాడు అంటూ వుపోద్ఘాతము ప్రారంభించాడు గోపాలరావు.

'అదేమిటండోయ్ ప్రాయశ్చిత్తము అంటున్నారు?'

'ఎందుకయ్యా వాగిస్తారు. అవాలసిన పని అంతా అయింది'

'అనుకున్నంతా అయిందీ?'

'నేను అనుకున్నానుటయ్యా. ఎంత పిలవందే వెళ్ళితేమాత్రం నెలలా, సంవత్సరాలా వాళ్ళింట్లో ఉన్నది? వాళ్ళతిండికి ఆశపడి వెళ్లానా? దాని దుంపతెగ రెండో రోజే వెళ్ళకొట్టాలి? మీరు చెప్పండి' అంటూ సమాధానంకోసం నోరు తెరిచి చూస్తున్నాడు గోపాలరావు.

'వెళ్ళి పొమ్మన్నాట్టయ్యా! ఎంత చెడ్డా అల్లుడేను,' అని వకతను అల్లుణ్ణి వెళ్ళిపొమ్మన్నారా' అంటూ యింకో ఆయన,

'రెండోరోజేట' అని మరొకాయన, యథాశక్తి రెచ్చగొట్టారు.

'మెల్లిగా అంటారేమిటండీ, ఫ్యానతో చెప్ప గెంటిస్తే' అంటూ వుద్రేకం వెళ్ళగక్కాడు గోపాలరావు.

'గెంటించటమే? ఎంత పొగరుమోతు మామగారు దొరికాడయ్యా!' అంటూ వకాయన శ్రుతి పట్టాడు.

అందుకనేగా యిప్పుడు నాకు ఆయనకు తగాదా. లేకపోతే యేముంది? ఇస్తానన్న పళ్లెం యిస్తానన్లేదని అబద్ధం.

'అడితే అడిగానా? వాకిట్లోకి వెళ్ళితే జరీ బట్టలు పెట్టలేదని సణిగానా? మనకు భగవంతుడివ్వాలి కాని, వకళ్ళు యిచ్చేదేమిటంట?' అన్నాడు ప్రశ్నార్థకంగా గోపాలరావు.

'మనకు కలిసి రావాలి కాని యింకొకళ్ళు పెట్టితే యెన్నాళ్ళు అనుభవిస్తాం,"

'మా బాగా అన్నారు. నేనూ అదే అనుకున్నా. నాకు యెందుకు కోపంరావటంలేదు గాని, ఆ కుట్రబుద్ధి, ఆ కుట్ర మాటలు యెందుకని? పెద్ద అల్లుడుదగ్గర యిట్లా చేస్తేనా, మూడోనాటికి తచ్చకొక్క పోయాడూ?'

'మనిషిని వట్టే చేస్తారు. పెద్ద అల్లుని దగ్గర యిట్లా యెట్లా చేస్తారు? నుక్కలు విరగవూ.'

'అవునండి అక్షరాలా నిజంపల్కారు. మీరు చెప్పండి. ఎక్కడైనా అల్లుడు చెప్పినట్టు మామగారు నడుచుకోవాలి గాని, మామగారు అల్లుణ్ణి అథారిటీ చెయ్యగా చూశారా?'

'మీరు చెపుతున్నారుగా?'

'నేను సరేనండి, యింకెవ్వరైనా వున్నారా అని.'

'ఎవ్వరుంటారండి యీ కాలంలో అణిగి?' మీరు కాబట్టి యిట్లా వూరుకున్నారు కాని, నాబోటా డవుతేనా? మూడు నిమిషాల్లో ముప్పతిప్పలు పెట్టి

లక్ష్మీనరసింహశాస్త్రి

మూడు చెరువులు నీరు త్రాగించేవాణ్ణి,' అంటూ మీసంమీద చెయ్యి వేశాడు అందులో వకాయన.

'అట్లా చెయ్యపట్టే పెద్దఅల్లుని దగ్గర చెప్పు క్రింద తేలులాగ అణిగి వచ్చినట్టు పడివున్నాడు. ఈ వేషాలన్నీ నా దగ్గరే వెంకటాయి వేషాలనీ! మా స్వానుగా ఎన్నాళ్ళు సాగుతాయో!' అన్నాడు తన కేదో ధైర్యం వచ్చినట్టు.

'సాగినన్నాళ్ళు సాగుతాయి!

'ఇంకా సాగనిచ్చేది వట్టిమాట లెండి.'

'అలుసు కనిపెట్టాడు, యింకా విహారం చేస్తారంట?'

'నేనా, ఏదైనా చేస్తా, మూషడుకును చెయ్యాలా? రైల్లో పెళ్ళాన్ని వక్కత్తిని పంపించేస్తా రోగం కుదురుతుంది.'

'ఎవరిదంట?'

'నేను అదే అనస్తున్నా. లేనిపోయింది అదిమాత్రం చెయ్యకండి. తీరా ఎక్కడైనా దారి తప్పిందంటే మీ కంఠానికి వస్తుంది.'

'నిజమేనండి మీరు చెప్పింది. ఆయనెట్లా పంపించాడంట! లేకపోతే యింకో కపని చేద్దా మనుకుంటున్నా. అసలు దాన్ని పుట్టింటెంటికి పంపించనే పంపించను.'

'మీరూ వెళ్ళరా?'

'పెళ్ళాన్ని పంపించకండా నేను వెళ్ళి అఘోరిస్తానుటండీ, మీరు ఎగతాళ్ళోకి దిగారూ?'

'ఊరుకోరా, యేమిటది పెద్దమనిషితో పని. ఒకే వుపాయంఅండి,' అన్నాడు అందులో వకాయన నోట్లో చుట్ట పైకి తీస్తూ.

'ఏడిసినట్టే వుంది వుపాయము, కూతుర్ని చూడాలని వుంటే వాళ్ళే వచ్చి చూస్తారు వకసారి. ఈ కరువు రోజుల్లో మీరు పంపించక పోవటమే వాళ్ళకు నయము,' అన్నాడు యింకోకాయన రెండు చిటికలు పొడుము పీలుస్తూ.

'నాకు అట్లాగే తోస్తోందండి. చావు వచ్చి పడింది. ఎట్లా వేగను యీ మామగారితో అంట! అసలు పుట్టింటికే పంపించేద్దామని వుంది. అట్లా అవుతే?' అన్నాడు గోపాలరావు గుడ్లు మిటకరించి.

'అట్లా పంపిస్తే మీకేం లాభంఅంట, ఇక్కడ చేతులు కాల్చుకోవటం తప్ప. తీగెకు కాయబరువా? కన్న కూతుర్ని యింట్లోనే వుంచుకుంటాడు యెన్నాళ్ళయితేం? ఏదో వోనాడు మీరే వెళ్ళి తెచ్చుకోవాల్సి వస్తుంది,' అన్నాడు ఓ సంసారి.

'అవునండి మీరన్న మాట నిజమే. రెండోకూతుర్ని ఆరునెలలనుంచి యింట్లో పెట్టుకోలా? అయినా ఓసారి అననే అన్నాడు, పెళ్ళాన్ని తీసుకువెళ్తానంటె, మళ్ళీ తీసుకొచ్చేవాళ్ళు లేరు నువ్వే మళ్ళీ తీసుకురావాలని,' అన్నాడు బిక్కమొహం వేస్తూ గోపాలరావు.

'ఇదెక్కడైనా వుందండి, ఎక్కడైనా అల్లుడు ఫలానా రోజుకు తీసుకురమ్మని, తీసుకు వళ్ళమని, మేము విన్నాంగాని, మామగారు యిట్లా చెప్పటం, మాకెక్కడ తగల్లేదండి,' అంటూ వకాయన ముక్కుమీద వేలువేశాడు.

'అందుకనే గాదండి యిందాకటినుంచి మొత్తుగునేది? యీయనతో యెట్లాగా వేగటంఅంట. ఎటొచ్చినాతంటాగావుందే. ఈ పెళ్ళి చేసుకోకండా వున్నా బాగుండేది అనిపిస్తోంది, అన్నాడు గోపాలరావు చివరకు విసుగుపుట్టి.

'చేసుకున్నారుగా' అంటూ వకాయన నగ్న సత్యాన్ని బయటపెట్టినట్లు, తల కొంచెం క్రిందకుదించి, కళ్ళజోడులోంచి తన దృష్టులు గోపాలరావు కళ్ళల్లోకి పోనిచ్చాడు.

'అందుకనేగా యీ అవస్థ? ఏదైనా మీరు చెప్పండి వుపాయం,' అంటూ ప్రక్క పెద్దమనిషివంక ఆశగా చూశాడు గోపాలరావు.

అవతల బెంచీమీదనుంచి, ఒకాయన, 'అసలు పోట్లాట యెందుకొచ్చిందండీ?' అంటూ జనాన్ని తోసుకుంటూ, గోగ్రహణంలో ఉత్తరుడులాగ మహా తీక్షణంగా వచ్చాడు గోపాలరావు దగ్గరకు.

'రెడ్డొచ్చె మొదలాడు అన్నట్లుంది', అన్నాడు వకాయన. ఇందాకటినుంచి చెప్పిన రామాయణం యేమిటి, మళ్ళీ సీత, రామునికి యేమవుతుందని అడగటం యేమిటి' అని రెండో ఆయన.

అందులో ఓ పెద్దమనిషి, 'అదికాదండి, యిన్ని చెప్పారు. అసలు పోట్లాట యెక్కడ ప్రారంభమయిందో చెప్పితే... అంటూ నీళ్ళు నమిలాడు.

'అట్లా అడగండి. నాది తప్పవుతే చెప్పు తీసుకొని కొట్టండి...' అంటూ వుద్రేకంగా ప్రారంభించాడు మళ్ళీ గోపాలరావు.

'అంత అవమానమా, బూట్సు తొడుక్కున్నాయనని పట్టుకుని...' అంటూ వకాయన చమత్కరించాడు.

'నేను కోపంలో అన్నానులెండి. మీరేమీ అనుకోకండి' అన్నాడు గోపాలరావు చటుక్కున

'పెళ్ళికి పిలవలేదనికూడ నేను ఎక్కువ అనుకోవటంలా. ఇంట్లోకొచ్చిన వాణ్ణి ఎందుకు వెళ్ళమనాలని. నాకది పట్టుదల. ఎంత హడావడిలో వుంటేమాత్రం...'

'హడావు డేమిటి !'

'ఏదో టెలిగ్రాం వచ్చింది. దాని గొడవలో వున్నాడు. పాపం గాభరాలో వున్నమాటనిజమే'

'చెప్పరేం ఆమాట? టెలిగ్రాంవచ్చి పాపం ఆయన హడావడిలోవుంటే... మీరేమన్నారు'

'నేనేమంటాను? మీరు యివ్వాళ సాయంత్రమే వెళ్ళతారు గామాలు. నాకు పనివుంది. రేపు వుదయాన నేనూ వెళ్ళాలి అన్నాను. అంతే'

'అప్పుడు వారేమన్నారు?'

'నేను అర్జంటుగా యీపూటే వెళ్ళాలి అంటూ వెళ్ళుతూ ఓ ప్యూనును పిలిచి మా అల్లుడు రేపు ప్రొద్దున్నే వెళతాడు. వుదయానే కారెక్కించు. కారుమాత్రం తప్పనీక అన్నాడు. మళ్లీ ఆనాడు కూడవుండి పోతానసేకదా అంటు,'

(48-వ పేజీ చూడండి)



రు. 3-0-0 కి 7 ఎంట్రీలు రు. 5-0-0 కి 12 ఎంట్రీలు ఆధారము:—"శబ్దార్థచంద్రిక"

అడ్డము: గ్యారంటీ బహుమతులు ఇచ్చుచున్న సంస్థపేరు, 4 ప్రొద్దుట నేలేచి ప్రతీవ్యక్తి "—"కడుగుకొనెదరు, 6 పరిమళద్రవ్యము, 8 ఆటలో ఓడినవారిని పరిహాసము చేయుమాట, 9 కష్టపడి చేయవలసినపనిని కష్టపడక చేయునట్లు ఏర్పర్చిన సాధన విశేషము, 10 ఆడుతాబేలు, 12 రాజదర్శనార్థము తెచ్చిన ద్రవ్యమును ఇలా అంటారు, 14 పశువులదేహమందు చేరి రక్తము పీల్చెడి జంతు విశేషము, 15 పరుగెత్తుట.

పజిల్ నెం 2.



నిలువు —1 బృహస్పతి, 2 చెలించునట్టి కన్నులగల ఆడుది, 3 ఇల్లు, 4 ఇనుపగుదియ 5 మృదంగము, 7 ఎదేని ఒకవిషయమును గూర్చి చిన్నగ్రంథమును వ్రాసినవాడు, 11 ఉత్తరములు వ్రాయువాడు, 13 కవచము తొడగిన గుర్రము, 17 మోరటిచెట్టు, 16 యుద్ధము, 18 నాగబాము, 19 బండి.

నిబంధనలు:—ఎన్ని ఎంట్రీలైనా తెల్లకాగితము మీద వ్రాసి పంపవచ్చును. లేనిచో 0-1-6 స్టాంపులు పంపినచో 18 ఎంట్రీలు (అచ్చువి) పంపబడును. ముగింపు తేదీ తరువాత వచ్చు ఎంట్రీలు అంగీకరించబడవు. ఎంట్రీల తోపాటు మనియార్డరు రశీదుగాని, క్రాస్ చేయని ఇండియన్ పోష్టల్ ఆర్డరుగాని జతచేయాలి. రు. 3/- పైన పంపిన ఎంట్రీ వారికి గెలచినవారి పట్టీ 30-11-51 ని పంపబడును మిగిలినవారు 0-1-0 స్టాంపు ఎంట్రీలతో పంపవలెను. కీ సొల్యూషను 21-11-51 ఆంధ్ర వారపత్రికలో ప్రకటించబడును. ఈ పోటీకి సంబంధించిన అన్ని విషయములలోనూ మేనేజింగ్ డైరెక్టర్ నిర్ణయమే ఖాయమైనది, న్యాయబద్ధమైనది. ఒకరుకన్న ఎక్కువ మంది గెలుపొందినచో బహుమతి పైకము సమానముగా పంచబడును.

ఎంట్రీలు మనియార్డర్లు ఈ దిగువ ఎడ్రసుకు పంపండి.

ఆంధ్రా క్రాస్‌వర్డ్సు (A. W 2.) రాజమండ్రి.

మా పజిల్సులో విడవకుండా పోటి చేయదలచినవారు రు. 3/- మనియార్డరుద్వారా పంపిన వారిపేరు రిజిష్టరుచేసి ప్రతీ పజిల్ కాగితములు, గెలిచినవారి లిష్టు, ప్రతీసారీ 18 ఎంట్రీలు సం॥ రం పొడుగున పంపబడును. మీరుపంపే 3 రూపాయిలు పోస్టేజి గురించి మాత్రమే. చేరేవారు మనియార్డరు దిగువ ఎడ్రసుకు పంపండి.

ఆంధ్రా క్రాస్‌వర్డ్సు (రిజిష్టర్డు సెక్షన్) రాజమండ్రి.

వండ్లగింజలో బియ్యపు గింజ

(8-వ పేజీ తరువాయి)

"బలే అర్థంతీశాడిరండి. జరిగినవిషయం అదా? యిందాకటినుంచి చెప్పరేం? మీరు రేపు వుదయాన వెళ్లుతానని ఆయనతో చెప్పారా, లేదా? ఏమన్నా అర్జంటుపనో మరేమిటో అని" వ్యాను ని పంపించి సగౌరవంగా సాగనంపటానికి చేసిన యేర్పాటండి. ఎంత కర్రోటకు డైనా మామగారు అల్లుణ్ణి రెండ్రోజులో జా వెళ్ళి పొమ్మంటాడుటండీ. అసలు మీ కెట్లా తోచిందండి ఆ వూహ? అంటూ మెత్తమెత్తగా చివాట్లు పెట్టాడు ఒకాయన.

'మీరూ అంతే అంటున్నారు, మా వాళ్ళు అట్లాగే అన్నారు లెండి నేనేమొ అట్లా అనుకున్నా,' అంటూ చప్పరించాడు గోపాలరావు.

'మీ పోట్లాటకు యిదే కారణం అయితే సర్దుకోవచ్చు. ఇంకా యేమైనా వుంటేమేం చెప్పలేం కానీండి,' అన్నాడు యింకో పెద్దమనిషి యింకా యేమైనా వున్నా యేమో కనుక్కుందామని.

'పెళ్ళికి పిలవకపోయినా, అన్నారు యిందాక. పిలుపులోకూడ తగాదా వచ్చిందా ఏమన్నా' అన్నాడు యింకో ఆయన యింకా చాలా స్టేషన్లు దాటాలి గాబట్టి.

'అదేం లేదులెండి. నా బావమరిది పెళ్ళికి నన్ను పిలవలేదు. పోన్లెండి పిలవకపోతే నాకేం లోపంవచ్చింది. వాళ్ళు వాళ్ళు ముఖ్యులు,' అని ముభావంగా వూరుకున్నాడు గోపాలరావు.

'ఇంకా వాళ్లెవరు? అని ఓ ప్రశ్న వేశారు.

'మా అమ్మ, నాన్నని పిలవటానికి మా వూరు వచ్చాడుగా,' అన్నాడు గోపాలరావు దాయలేక.

'బలే బాగావుంది, మీ అమ్మ నాన్నని పెళ్ళికి పిలిచినవాడు మిమ్మల్ని పిలవడటండీ. మిమ్మల్ని పట్టి వాళ్లా వాళ్లని పట్టి మీరా? ఆమాత్రం గ్రహింపులేదండీ? ఆ హడావడిలో మిమ్మల్ని పిలిచాననుకున్నాడో లేక మిమ్మల్ని పిలిస్తే మీరు పరాయిలో వున్నారో,' అని సమర్థించాడు యింకోకాయన.

'ఆ విషయంమాత్రం కాదులెండి. బహుశా పిలిచాననుకున్నాడేమొ' అంటూ సర్దుకున్నాడు గోపాలరావు.

'నేనింకా యేమిటో యేమిటో అనుకున్నా. మంచి కాలక్షేపమే అయింది యివ్వాళ బండీలో. మా స్టేషను వస్తోంది యిక సర్దుకోవాలి' అంటూ ఒకాయన లేచి నుంచున్నాడు.

'మా మామగారు వూరికే అట్లా అవుతే నేనూ యీ స్టేషన్లోనే దిగుతాను,' అన్నాడు గోపాలరావు.

వాళ్లందరి పకపక నవ్వులు యింజను కూతలో కలిసిపోయినాయి. ★

స్వీకారము

వదరుబోతు :—విజయదశమినాడు వెలువడిన ఈ వారపత్రిక మొదటి సంచిక మా కార్యాలయానికి చేరినది. సంపాదకుడు కె. దశరథరామయ్య; కార్యాలయం శ్రీనివాస అగ్రహారం, నెల్లూరు; ఆరు పేజీలు, వెల 0-2-0

కాశ్మీర్ డా॥ గ్రాహం నివేదిక

(5-వ పేజీ తరువాయి)

యుద్ధనినాదాలనూ అరికట్టాలని కూడా భద్రతామండలి ఉభయప్రభుత్వాలకూ ఆజ్ఞ ఇవ్వాలని సూచించాడు.

సమాధానం కుదరకపోవడానికి కాశ్మీర్ రాజ్యాంగపరిషత్సమావేశ మొక ముఖ్య కారణమని డా॥ గ్రాహం అన్నాడు. కాని పండిట్ నెహ్రూ ఈ రాజ్యాంగ పరిషత్సభకూ ప్లెబిసైట్ కూ సంబంధం లేదనీ, ప్లెబిసైట్ నిర్ణయాలకు రాజ్యాంగ పరిషత్సభ నిర్ణయాలు ఆటంకం కాబోవనీ స్పష్టపరిచి ఉన్నారు. అయినప్పటికీ పదేపదే ఈ ఆరోపణ చేయడంవల్ల సమాధానం కుదరడానికి ఆటంక మేర్పడుతుందే కాని సహాయపడదని భద్రతామండలి గ్రహించడం లేదు.

ఎంతమంది మధ్యవర్తులువచ్చి ఎట్టి సూచనలు చేసినప్పటికీ భారతప్రభుత్వం తమ అభిప్రాయాన్ని స్పష్టంగా ఇదివరకే తెలియపరిచింది. సైనికోపసంహరణ విషయంలో పరిష్కృత్యాన్ని అంగీకరించడం కల్ల, ఇటువంటి సమస్య సామరస్యం వల్లనే పరిష్కరించబడాలి. అలా కాని పక్షంలో తిరిగి అశాంతి తప్పదు. 'ఆజాద్ కాశ్మీర్' సైనికదళాలను నిరాయుధం చేసి దాడి ముప్పును పూర్తిగా తొలగించేవరకూ కాశ్మీర్ నుంచి భారత సైన్యాలను తరలించడం అసంభవం.

కాశ్మీర్ లో ప్లెబిసైట్ శాంతియుతంగా, స్వేచ్ఛగా, న్యాయంగా జరగాలంటే ఈషరతులు నెరవేరక తప్పదు. ఈషరతులకు లోబడి భారత ప్రభుత్వం భద్రతామండలి తీర్మానాలను చిత్తశుద్ధితో పాటిస్తున్నది. ★



సత్యవతీనగర్ లో (ఢిల్లీ) కాంగ్రెస్ సమావేశాలకోసం వేసిన, పెండాల్ బుధవారంనాడు దగ్ధమైపోయింది.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty St., Madras.